
అమ్రాబాద్ : మన్ననూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


అచ్చంపేటటౌన్ : విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఉప్పునుంతల : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చారకొండలో జయంతి వేడుకలో నాయకులు

మహిళా చైతన్యానికి ప్రతీక ఐలమ్మ

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ
- ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పీ
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి
- ఊరూరా విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన నాయకులు, అధికారులు

అమ్రాబాద్, సెప్టెంబర్ 26 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండలంలోని మన్ననూర్ అంబేద్కర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ పేరును కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలందరూ తమ హక్కుల కోసం న్యాయబద్ధంగా పోరాటం చేసి సాధించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ : ఐలమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ, పోలీస్ సిబ్బంది

ఆదర్శంగా తీసుకోవాలి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 26 : చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎస్పీ, అదనపు ఎస్పీ, పోలీసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, భరత్, ఏఆర్‌డీఎస్పీ చారి, డీసీఆర్‌బీసీఐ, ఆర్ఐ, ఎస్‌బీసీఐ, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 26 : అచ్చంపేట పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లయ్య, లింగమయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు బాలరాజు, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్, సెప్టెంబర్ 26 : కొల్లాపూర్ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో పట్టణంలోని ఐలమ్మ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలిక పాఠశాలలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని కుడికిళ్ల, ముక్కిడిగుండం, సోమశిల, సింగోటం గ్రామాల్లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి జరుపుకొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో సింగోటం గ్రామానికి ప్రత్యేక స్థానం ఉందని బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కిరణ్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర నారి చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, రజక సంఘం మండలాధ్యక్షుడు నందం, రజక సంఘం నాయకులు యాదయ్య, శంకర్, ఆంజి, జగదీశ్, లెనిన్, మాజీ ఎంపీటీసీ ఈదమయ్య, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు చండీశ్వర్‌గౌడ్, నాయకులు రాధాకృష్ణ, శ్రీను గౌడ్, పర్వతాలు, యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, సెప్టెంబర్ 26 : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం సర్కిల్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె పోరాట పటిమను కొనియాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంతోపాటు మండలంలోని పాలెం గ్రామంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, బాల స్వామి, అల్లోజీ, నాగరాజు, యాదగిరి, రఘు, మల్లేశ్, సురేశ్, రాజు, శేఖర్ ఉన్నారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 26 : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, నాయకులు మల్లయ్య గౌడ్, రాజమ్మ, బాల స్వామి, భాస్కర్, శాంతయ్య, ఆంజనేయులు రమేశ్, నిరంజన్, మైబు, జంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం రజక సంఘం, ఆయా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకొన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాశన్న, కృష్ణయ్య, విజయ్, తిరుపతయ్య, చిన్నజంగయ్య, జంగయ్య, సాయిబాబు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 26 : పెద్దకొత్తపల్లిలోని రెవెన్యూ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మోహన్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

కొల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

బిజినేపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి : నివాళులర్పిస్తున్న తాసీల్దార్ మోహన్

పేదల సంక్షేమానికి దూల్యానాయక్ కృషి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 26 : పేదల సంక్షేమానికి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ దూల్యానాయక్ కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జొన్నలబొగుడ గ్రామ మాజీ సర్పంచ్ దూల్యానాయక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి గురువారం ఆయన హాజరై గత జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గణేశ్‌రావు, విండో చైర్మన్ రాజ గౌడ్, రవినాయక్ ఉన్నారు.

పత్తిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

పత్తిపంటను పరిశీలిస్తున్న సైంటిస్టులు

బిజినేపల్లి, సెప్టెంబర్ 26 : రైతులు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణాలతో పత్తిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహదేవునిపేట, పాలెం, లట్టుపల్లి, పోలేపల్లి, గంగారం గ్రామాల్లో ఉన్న అధిక సాంద్రత పత్తిసాగు చేసిన రైతుల పంటలను శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అధికవర్షపాతం సమయంలో రైతుల పొలాల్లో కాయకుళ్లు తెగులు గమనించడం జరిగిందని, దీని నివారణ కోసం కాపర్ ఆక్సిడ్ క్లోరైడ్ 3 గ్రాములు నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. అనంతరం జిల్లాలో సాగు చేస్తున్న అధిక సాంద్రత పత్తి సాగు పథకానికి సంబంధించిన అనుభవాలను వివరించారు. ఈ ప్రాజెక్టులో 16 క్లస్టర్లలో 88 గ్రామాల్లో 649మంది రైతుల క్షేత్రాల్లో 440 హెక్టార్లలో ఈ ప్రదర్శన క్షేత్రాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కోయంబత్తూర్ సైంటిస్ట్ సబేశ్, శైల, రామకృష్ణ, రాజశేఖర్, రఘువరణ్ సింగ్, రాజేశ్, హరీశ్, పుష్పలత, జ్ఞానేశ్వర్‌తోపాటు రైతులు ఉన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

బిజినేపల్లి, సెప్టెంబర్ 26 : బిజినేపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం గురుకుల సెక్రటరీ వర్షిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు మార్చిలో జరగబోయే పరీక్షలకు బాగా చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు సెక్రటరీ హన్మంతునాయక్, జోనల్ ఆఫీసర్ నిర్మల, ప్రిన్సిపాల్ సుమతి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★కల్వకుర్తిలో 150 గజాల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. 40 అడుగుల రోడ్ మరియు 700 మీటర్ల నుండి MBNR X రోడ్. రేటు: 50 లక్షలు. సెల్ నెం.: 9010333505.
NT-335168

BUSINESS OFFER
★పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి
- అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 26 : విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపనచేసి, భూమిపూజ నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ దశలోనే విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరిస్తానన్నారు. చాలా గ్రామాల్లో పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, నూతన భవన నిర్మాణాలకు సీఎం, కలెక్టర్, మంత్రుల సహకారంతో అత్యధికంగా నిధులను తీసుకువచ్చి పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, కౌన్సిలర్లు జక్కా రాజ్‌కుమార్‌రెడ్డి, కావలి శ్రీను, నిజాం, విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

వట్టెం పంప్‌హౌస్ పరిశీలన

వట్టెం రిజర్వాయర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు వరదనీటితో నిండిన పంప్‌హౌస్‌లోని నీటిని మోటర్లతో తోడి మోటడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన పంప్‌హౌస్‌ను ఈఈ పార్థసారథితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద జలాలు రావడం వల్ల రెండు వారాల కిందట వట్టెం పంప్‌హౌస్ మునిగిపోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల కొద్ది రోజుల్లోనే 30 ఫీట్లకు పైగా ఉన్న వరదనీటిని తోడేయడం జరిగిందన్నారు. అయితే పంప్‌హౌస్ రన్నింగ్ కోసం కావాల్సిన విద్యుత్ కోసం సీఎం రూ.62 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే వివరించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కొల్లాపూర్, సెప్టెంబర్ 26 : అంగన్‌వాడీలకు మూడు సంవత్సరాల బీఎల్‌వో పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు మూడేళ్లుగా బీఎల్‌వో విధులు చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ బిల్లులను ఇవ్వాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వనతి పత్రాన్ని ఆర్డీవో నాగరాజుకు అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంత్, సీఐటీయూ నాయకుడు దశరథం ఉన్నారు.

అభివృద్ధికి పాటుపడాలి

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 26 : రాజకీయ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం మాని కల్వకుర్తి పట్టణాభివృద్ధికి పాటు పడాలని బీజేపీ నాయకుడు రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఓ ఉద్యోగి రూ.30లక్షలకు పైగా స్వాహా చేస్తే అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, శేఖర్‌రెడ్డి దుర్గాప్రసాద్, కృష్ణగౌడ్, బాబిదేవ్ ఉన్నారు.

ఇసుక రవాణా చేస్తే చర్యలు

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 26 : ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని ఎస్సై మాధవరెడ్డి అన్నారు. గురువారం ఊర్కొండ మండలం జకినాలపల్లికి చెందిన సురేశ్ కల్వకుర్తి మండలం ఎల్లికట్టలో అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న మినీటిప్పర్‌ను పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇయర్ ఫోన్స్ వాడకాన్ని తగ్గించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి

ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 26 : ఇయర్ ఫోన్స్ వాడకాన్ని తగ్గించి చెవి టితనాన్ని నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని స్వరాజ్యలక్ష్మి అన్నారు. గురువారం జాతీయ చెవిటి నివారణ, నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆ మె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతిఒక్కరూ సెల్ ఫోన్లను విరివిగా వాడుతున్నారని, అందులో ఇయర్ ఫోన్స్, హెడ్ ఫోన్స్, బ్లూటూత్ ఎక్కువసేపు వినియోగించడం వల్ల వినికిడి సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు. ఎవరికైనా చెవి పోటు, చెవిలో చీము రావడం తదితర సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు వెంకటదాసు, శ్రీనివాసులు, కృష్ణ మోహన్, రవికుమార్, స్థానిక వైద్యాధికారి నారాయణస్వామి, డీపీవో రేణయ్య, పర్యవేక్షాధికారులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, మాతృభూమి నర్సింగ్ కాలేజ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 26 : ప్రతి విద్యార్థికి చదువు క్రమశిక్షణతో పాటు చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాలబాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు తమకు జరిగిన అన్యాయాలపై సమాచారం ఇస్తే పోలీసులు రక్షించి సహాయం చేస్తారన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని రానున్న పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. అనంతరం ఫోక్సో, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్‌రావు, శ్యాంప్రసాద్‌రావు, భవానీబాయి, రాంచందర్, ఖాజా అబ్దుల్‌రహీం, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, ప్రిన్సిపాల్ రాజుతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 26 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో, తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీసీ మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం కల్వకుర్తిలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీసీ సమగ్ర కుల గణన, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో మహాధర్నా నుచేపడుతున్నట్లు తెలిపారు. మహాధర్నా కార్యక్రమానికి బీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌గౌడ్, పెద్దయ్య, జంగయ్య, గణేశ్, శ్రీధర్, అనిల్, గిరినాయక్, బీమయ్య, శేఖర్ గౌడ్, రవి, శంకర్ ఉన్నారు.

విద్యార్థినులకు పండ్లు పంపిణీ

పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 26 : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి జయంతి సందర్భంగా మండలకేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రం లో కేజీబీవీలో విద్యార్థినులకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీందర్‌నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, విండో డైరక్టర్ నరేందర్‌రెడ్డి, మోహనాచారి, స్వామి, ప్రభాకర్, సైఫ్, కృష్ణ, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్, టైగర్ నర్సింహా, అన్సార్ పాల్గొన్నారు.

ఎస్ఏవీ గుప్తా వృద్ధాశ్రమంలో..

అచ్చంపేట టౌన్ సెప్టెంబర్ 26 : అచ్చంపేట పట్టణంలోని ఎస్ఏవీ గుప్తా వృద్ధాశ్రమంలో పట్టణానికి చెందిన సంధ్య, రవి దంపతుల కుమారుడు మణిదీప్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు గురువారం పండ్లు పంపిణీ చేశారని వృద్ధాశ్రమ నిర్వాహకులు సంధ్యారాణి, గణేశ్ తెలిపారు. వృద్ధులు చిన్నారిని అభినందించారు.

దేవగన్నేరు పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

వెల్దండ, సెప్టెంబర్ 26 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ వెలకట్టలేనిదని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని అజిలా పూల్‌లోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత తగుళ్ల గోపాల్ సహకారంతో విద్యార్థులు రచించిన దేవగన్నేరు కవితా పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో చిన్నారులచే దేవగన్నేరు కవితా పుస్తకం రచించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులను ప్రతిభ వంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు భూపతిరెడ్డి, మోతీలాల్, సంజీవ్‌కుమార్, లక్ష్మమ్మ, మల్లేశ్‌గౌడ్, కాలె వెంకటేశ్, ఎంఈవో చంద్రుడు, నోడల్ అధికారి రవీందర్, ప్రొఫెసర్ యాకుబ్, హెచ్ఎం డేవిడ్ ఉన్నారు.

బియ్యం, సరుకులు పంపిణీ

వెల్దండ, సెప్టెంబర్ 26 : మండలంలోని కొట్ర గ్రామలో బూత్కురి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొట్ర గ్రామసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్‌రావు బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి 25 కేజీల బియ్యం, 9 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. పరామర్శించిన వారిలో సంస్థ సభ్యులు మల్లేశ్, రవి ఉన్నారు.

పేదలకు అండగా ఉంటా..

వెల్దండ, సెప్టెంబర్ 26 : నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బండోనిపల్లికి చెందిన అర్జున్ కుటుంబం కొంత కాలంగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాఘవేందర్‌రెడ్డి వెంటనే హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో బాధితుడు అర్జున్‌కు రూ.43వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు రవి, ఉపేందర్, నరేశ్ ఉన్నారు.

చెంచుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

కొల్లాపూర్, సెప్టెంబర్ 26 : కేంద్ర పభుత్వం చెంచుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. చెంచుల సంక్షేమం ఖర్చు చేసే నిధులు దారి మళ్లకుండా ఉండేందుకు ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ (పీఎంజేయూజీఏ) పథకంలో చెంచులను సభ్యులుగా చేర్చుతున్నారు. దీని కోసం ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నట్లు ఎల్లూరు చెంచుగూడెంకు చెందిన చెన్నమ్మ గురువారం వివరించారు. ఐటీడీఏ ద్వారా చెంచులకు నూతన రేషన్ కార్డుల మంజూరు నుంచి ఇండ్లను నిర్మించడంతో పాటు ఇతర సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కొల్లాపూర్, సెప్టెంబర్ 26 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కొల్లాపూర్ పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహ కార్యదర్శి పరశురాం మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర